# యెరూషలేములోని యూదులకు దేవుని సువార్త పరిచర్య

## (God's Evangelism of the Jews in Jerusalem)

**అపొ.కార్య. 3. అధ్యాయము.**

| |
|---|
| పాత్రలు: దేవుడు, యేసుక్రీస్తు, పరిశుద్ధాత్మ, యూదులు, అపొస్తలులు, పేతురు, యోహాను. |

అబ్రహాము ఇస్సాకు యాకోబు అనువారి దేవుడు అనగా మన పితురుల దేవుడు తన సేవకుడైన యేసును మహిమపరచి యున్నాడు. 13

శృంగారమను దేవాలయపు ద్వారమునొద్ద కుంటివాడైన బిక్షగాడిని నజరే యుడైన యేసుక్రీస్తు నామమున దేవుడు స్వస్థపరచెను. ఇది సొలొమోను మంటప ములో శ్రోతలను విస్మయమునొందేలా చేసెను. అక్కడ పేతురు యేసుక్రీస్తు జీవాధి పతి యని ప్రసంగించెను. 1-15

**ప్రసంగ నిర్మాణము మరియు విషయము.**

ఎ. తమ పాపములు తాము అర్థము చేసికొనుటకు సహాయపడునట్లు శ్రోతల కూర్పు. 13-16

1. పిలాతు ఎదుట యూదులు నిరాకరించిన యేసుని శ్రోతలైన ఇశ్రాయేలీ యుల పితురులైన అబ్రహాము ఇస్సాకు మరియు యాకోబుల దేవునితో పేతురు కలిపెను. 13-16
2. తర్వాత, నరహంతకుని విడుదల చేయగోరి, యేసుని చంపగోరితిరని వారి మీద నేరము మోపెను.
3. వారు చంపినవాడు పరిశుద్ధుడని, నీతిమంతుడని "జీవాధిపతి" యని ఆయన గుర్తించెను.
4. దేవుడు యేసుని మృతులలోనుండి లేపెను. ఆయన సజీవుడు అందుకు మేము సాక్షులమని పేతురు ప్రకటించెను.
5. కడకు వారుచంపిన యేసునకు, వారియెదుట స్వస్థపరచబడి నిలబడియున్న కుంటివానికి మధ్య సంబంధమును పేతురు తెలిపెను. స్వస్థపరచబడినవాడు దేవుని స్తుతించుచు వారి ముందు నడయాడుచుండెను.
6. పేతురు, యెహానులకు యేసు నామము మీదనున్న విశ్వాసమును బట్టి దేవుడు యేసు మూలముగా పరిశుద్ధాత్మ ద్వార కుంటివాని స్వస్థపరచెను.

బి. మారుమనస్సుకు పిలుపు. 17-21

1. యూదులు తమ అజ్ఞానమువలన చేసినను, అది పాపమే కాబట్టి వారు మారుమనస్సు పొందనవసరమున్నది.
2. యూదులు చేసినది పాపమైనప్పటికి యేసు శ్రమలను గూర్చి ప్రవక్తల ప్రవచనాల ప్రకారము దేవుని చిత్తము నెరవేర్చబడినది.
3. తమ పాపముల విషయమై మారుమనస్సు పొంది దేవుని వైపు తిరిగిన వారి పాపములు "తుడిచిపెట్టునట్లు" యేసు శ్రమలు దేవుని నీతియాయెను. రోమా 3:25,26; హెబ్రీ. 8:12.
4. మారుమనస్సు పొంది యేసు వైపు తిరిగిన విశ్వాసులు ఈ అంత్య దినముల కాలమందు "ఉపశమన కాలమనుభవించిరి."
5. దేవుడు సమస్తమును పునరుద్ధరణ చేయు వరకు యేసు పరలోకమం దుండును.

సి. యేసుక్రీస్తు ఒక్కడే.

1. ఈయన మోషేలాంటి ప్రవక్త; కాబట్టి ఈయన మాట వినుడి.
2. సమూయేలు మొదలుకొని ఎందరో ప్రవక్తలు ప్రవచించిన "క్రీస్తునందు" ఉపశమనము పొందే అంత్యదినములివి.
3. మారుమనస్సు పొంది ప్రభువు వైపు తిరుగువారు అబ్రాహాము మొదలుకొని ఇశ్రాయేలీయుల తండ్రులతో దేవుడు చేసిన నిబంధనకు వారసులు.
4. మొదట ఈ యూదులకు సువార్త ప్రకటించబడెను. వారి దుష్ట మార్గముల నుండి తిరుగుటకు వారికి మొదట అవకాశమివ్వబడెను.

దీనికి ముందు కొద్ది నెలల క్రితం పిలాతు యెదుట యేసును సిలువ వేయుమని కేకలు వేయడానికి కూడుకున్న ప్రజలే ఇప్పుడు పేతురు మాట్లాడటం వింటున్నారు. ప్రసంగిస్తున్న పేతురు కూడా ఆయన ఎవరో తెలియదని బొంకినవాడే. అయినప్పటికినీ అపొస్తులుల కార్యములు మూడం అధ్యాయములో యేసు తన తండ్రి నిమిత్తము ఈ ప్రజలను రక్షించటానికి తన రెండవ గొప్ప సువార్తీకరణ పరిచర్యను నడిపించెను. మానవుల పట్ల దేవునికున్న గొప్ప ప్రేమ మరియు సహనము ఈ సంఘటనను జరిగించడంలో బయలుపరచబడెను.

## చర్చ కొరకైన ప్రశ్నలు

1. జీవాధిపతి ఎవరు?
2. ఈ సువార్తీకరణ కూడిక ఎక్కడ జరిగింది?
3. ఒక కుంటివాడైన మనుష్యుని స్వస్థపరిచే సందర్భంలో నజరేయుడైన యేసును అబ్రాహాము, ఇస్సాకు మరియు యాకోబులకు సంబంధించిన వానిగా చెప్పటంలో పేతురు ఎందుకని చాలా జాగ్రత్తగా ఉండెను?
4. పేతురు ప్రసంగమును వినునట్లు అనేక మంది ప్రజలు కూడుకునేలా యేసు పరలోకము నుండి తన శక్తిని ఎలా ఉపయోగించెను?
5. పేతురు తన ప్రసంగ ఉపోద్ఘాతమందు దేనితో అతడు తన శ్రోతలను ఆజ్ఞా పించెను?
6. యూదుల మహా సభలోని అనేక మంది సభ్యులు పేతురు పరిచయము చేసిన సిద్ధాంతమును స్వీకరించలేదు, ఆ సిద్ధాంతమును పేర్కొనుము.
7. ప్రదర్శించబడిన ఒక అద్భుతాన్ని తృణీకరించటం విరోధులకు ఎందుకని సాధ్యం కాలేదు?
8. స్వస్థతపరిచే శక్తిని పేతురు ఎవరికి ఆపాదించినాడు?
9. శ్రోతలను సంబోధించడానికి పేతురు వాడిన పదము ఏమిటి?
10. తెలియక చేసిన పాపములు పాపముగా లెక్కించబడతాయా?
11. యేసును మెస్సీయగా అంగీకరించని శ్రోతలలోని కొంత మంది యూదులు దేవుని ఉద్దేశములను ఎలా నెరవేర్చారు?
12. పేతురు యొక్క శ్రోతల ప్రయోజనార్థం మోషే ఏమి చెప్పాడు?
13. శ్రోతలు జీవించిన విధానమును గూర్చి దేవుని ఆలోచన ఏమైయుండెను?
14. నశించిన ఆత్మల కొరకైన ప్రేమ కాకుండా ఈ కూడికను ప్రభావితం చేసిన కారము ఒకటి ఉన్నది, ఆకారకమును తెలుపుము.